క్లుప్తంగా

టార్పాలిన్ల పంపిణీ



టార్పాలిన్లు పంపిణీ చేస్తున్న కొత్తగూడెం వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్

దెందులూరు: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సిటీ కోఆర్డినేటర్ బలే సురేష్ శింగవరంలో 15 గిరిజన కుటుంబాలకు టార్పాలిన్లు అందజేయడం అభినందనీయమని కొత్తగూడెం సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్ అన్నారు. శుక్రవారం శింగవరంలో బలే సురేష్ ఆధ్వర్యంలో 15 మంది గిరిజనులకు టార్పాలిన్లు, వారి పిల్లలకు ఔట్‌డోర్ లెర్నింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), కనకరాజు, ఉమెన్ కానిస్టేబుల్ శిరిషా, ఉజ్వల్ ఉన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం



గోపన్నపాలెంలో కబడ్డీ పోటీలు

దెందులూరు: ఆడుదాం ఆంధ్రలో భాగంగా శుక్రవారం గోపన్నపాలెంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. గోపన్నపాలెం, సోమవరప్పాడు, సానిగూడెం టీమ్‌లు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. తొలుత పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ ఎం.మనోహర్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పార్థసారథి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూకే హ్యాండ్ బాల్ మహిళల జట్టుకు శిక్షణ



హ్యాండ్‌బాల్ మహిళల జట్టుకు శిక్షణనిస్తున్న ఏఓ కరుణానిధి

దెందులూరు: ప్రతిభ, నిరంతర సాధన, ఆసక్తి, విజయానికి ఏకైక మార్గమని హేలాపురి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అట్లూరి శ్రీనివాసరావు, ఏఓ టీఎస్ కరుణానిధి అన్నారు. శుక్రవారం గోపన్నపాలెంలో హేలాపురి ఇంజనీరింగ్ కళాశాలలో వారు మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు పెరియల్ యూనివర్సిటీ సాలెం తమిళనాడులో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు.దీనికి సంబంధించి కళాశాలలో జేఎన్‌టీయూకే హ్యాండ్‌బాల్ మహిళల జట్టుకు శిక్షణనిస్తున్నట్టు తెలిపారు. ఏఓ కరుణానిధి క్రీడాకారులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, క్రీడాకారులు ఉన్నారు.

నిరంతర పర్యవేక్షణతోనే విద్యా ప్రమాణాల పెంపు



బువ్వనపల్లి ప్రీ హైస్కూల్లో విద్యార్థుల రాత పుస్తకాలు తనిఖీ చేస్తున్న ఎంఈవో రాంబాబు

గణపవరం: ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణతోనే విద్యా ప్రమాణాలు పెరుగుతాయని ఆ దిశగా ఉపాధ్యాయులు కష్టపడి పనిచేయాలని ఎంఈవో కె.రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన బువ్వనపల్లి ప్రీహైస్కూలును ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల రాత పుస్తకాలు, వర్క్ బుక్కులను ఆయన పరిశీలించారు. రాత పుస్తకాలు పేజీల వారీగా కరెక్షన్ చేయాలని, ప్రతి పేజీపై ఉపాధ్యాయుని సంతకం ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. హోం వర్క్ ఎప్పటికప్పుడు కరెక్షన్ చేస్తున్నదీ లేనిదీ పరిశీలించారు. స్మార్ట్ టీవీ, ఐఎఫ్‌పీల వినియోగంపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంకు ఏసుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత సత్తా చాటాలి

ఉంగుటూరు: నారాయణపురం శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన డా. కొండ రవి మాట్లాడుతూ దేశంలోని శక్తివంతమైన యువత ఉన్నారని వారంతా వ్యవసనాలకు దూరంగా ఉంటూ సత్తాచాటుతూ ప్రపంచంతో పోటీపడి రాణించాలని అన్నారు. ముఖ్య వక్త చేబ్రోలు ఏఎస్సై సాంబశివరావు యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఉదాహరణలతో తెలియజేశారు. వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమ నిర్వాహకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నిర్మల జ్యోతి మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో భాగంగా విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు కృష్ణ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్ల మంజూరు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- బువ్వనపల్లి, గణపవరంలో నూతన పింఛన్ల పంపిణీ
- రూ.3 వేలు పెంచడంపై లబ్ధిదారుల్లో ఆనందోత్సాహం



నిడమర్రు: బువ్వనపల్లిలో లబ్ధిదారులకు పింఛన్ నగదు రూ.3వేలు అందిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: అర్హతే ప్రామాణికంగా పింఛన్లతోపాటు పథకాలన్నీ అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్వసనీయ నేతగా ప్రజల మన్ననలు అందుకుంటున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం బువ్వనపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ పింఛన్ కానుక రూ.3వేలు పెంపు కార్యక్రమంతోపాటు మండలంలో నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో లబ్ధిదారులు ఇచ్చే అరకొర పింఛన్ నగదు కోసం గ్రామ పంచాయతీల వద్ద క్యూలైన్లలో పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. నేడు ఈ సామాజిక భద్రత పింఛన్ ప్రతీ అవ్వాతాత, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తదితర లబ్ధిదారుల ఆత్మగౌరవం కాపాడుతూ వాటి ఇంటి వద్దకే వలంటీర్ల ద్వారా పింఛన్ నగదును ఒకటో తేదీనే అందించే గొప్ప కార్యక్రమాన్ని సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. మండలంలో మొత్తం 6,234 పింఛన్ లబ్ధిదారులకు ప్రస్తుతం రూ.3వేలు అందిస్తున్నట్టు తెలిపారు. మండలంలో మరో 132 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ముఖ్యమంత్రి సందేశాన్ని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయాల కన్వీనర్ నౌడు వెంకట అచ్యుతరామారావు, సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, ఎంపీటీసీలు ముదునూరి త్రివేణి, ముత్యాల రామసుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను తదితరులున్నారు.

పేదల ఇంటికి పెద్ద కొడుకుగా సీఎం జగన్



పెదపాడు: గుడిపాడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఘంటసాల ప్రభాకరరావు, నాయకులు

గణపవరం: పేదల కోసం ప్రత్యేకంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదింటికి పెద్ద కొడుకుగా నిలిచారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం కన్యకా పరమేశ్వరి వర్తక సంఘ భవనంలో మండలంలోని పింఛనుదారులకు పెంచిన పింఛన్లను, నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పాలనలో రాష్ట్రంలో వృద్ధులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు పడకూడదని, వారి అవసరాలకు ఇతరులపై ఆధారపడకూడదన్న సంకల్పంతో వృద్ధాప్య పింఛన్ సొమ్ము రూ.3 వేలకు పెంచడమే కాక, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛను మంజూరు చేశారని అన్నారు. గ్రామాల వారీగా కొత్తగా మంజూరైన పింఛన్లు, పెరిగిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, ఎంపీడీవో జ్యోతిర్మయి, సర్పంచ్ మూర అలంకారం, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, పట్టణ కన్వీనర్ రొంగల శ్రీను, మండల సచివాలయ కన్వీనర్ ఎంఆర్‌కే, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఉంగుటూరు: నారాయణపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న బండారు నాగరాజు

సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ

పెదపాడు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛను రూ.3వేలు అందిస్తున్నారని రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ డైరక్టరు ఘంటసాల ప్రభాకరరావు తెలిపారు. పెదపాడు మండలంలోని గుడిపాడులో శుక్రవారం సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేసారు. నాయకులు ఘంటసాల రామ్మోహనరావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు జేజేలు

ఉంగుటూరు: ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని ఎంపీటీసీ ఛాంబర్ మండల అధ్యక్షుడు బండారు నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం చేబ్రోలులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నాగరాజుతో పాటు పెంచిన పింఛన్లు అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు శుక్రవారం సంతోషంతో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబరు లోక్ వినోద్‌కుమార్, వలంటీరు వెలగల మూర్తి, కటారి దుర్గాప్రసాదు, వైఎస్సార్ సీపీ కన్వీనర్లు పాల్గొన్నారు.



ఉంగుటూరు: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పింఛన్ లబ్ధిదారుడు

ఎన్నికల హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగన్

పెదవేగి : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన సీఎం జగన్ ప్రజల్లో గుండెల్లో కొలువయ్యారని బాపిరాజుగగూడెం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వీరమాచినేని నాగబాబు అన్నారు. పెంచిన పింఛన్ నగదును రూ.3 వేలను స్థానిక నాయకులు, వలంటీర్ల సమక్షంలో నాగబాబు లబ్ధిదారులకు అందించారు. నడిపల్లిలో సచివాలయ కన్వీనర్లు గృహసారథుల ఆధ్వర్యంలో పెరిగిన పింఛన్ నగదు రూ.3 వేలు లబ్ధిదారులకు అందజేశారు. పార్టీ అధ్యక్షుడు ఊక్కుర్తి నాగేశ్వరరావు, మద్దాల రాజేశ్వరి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జి స్టాలిన్, మద్దాల గోపాలరావు, యాదవ సంఘం ప్రెసిడెంట్ గొడ్డాటి తాతారావు పింగళి, యాకోబు వెంట్రుపాటి మహేష్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సాబ్జీ ఆశయ సాధనకు కృషి చేయాలి

గణపవరం: దివంగత ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఉద్యమ నేత షేక్‌సాబ్జి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని పలువురు అన్నారు. శుక్రవారం గణపవరం మండలం పిప్పరలో మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో సాబ్జి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూటీఎఫ్ కార్యదర్శి హోతా ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసి, ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. పలువురు సాబ్జి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా సాబ్జి చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకుడు భవాని ప్రసాద్, మద్దాల వెంకటేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకతను వివరిస్తున్న ఎస్సై చావా సురేష్‌కుమార్

భీమడోలు: నిబంధనలు ఉల్లంఘిస్తే ద్విచక్ర వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ అన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు శుక్రవారం సాయంత్రం భీమడోలు వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారిలో 60శాతం మంది మృత్యువాత పడుతుండగా అందులో హెల్మెట్ ధరించకపోవడం వల్లే అధిక సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు తప్పని సరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకటేశ్వరరావు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం తథ్యం



శ్రీరామవరంలో ఎంపీ నందిగం సురేష్‌ను సత్కరిస్తున్న కామిరెడ్డి నాని

దెందులూరు: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ మరోసారి ఘన విజయం సాధించడం తథ్యమని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి పదవి చేపట్టడం ఖాయమని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. శుక్రవారం శ్రీరామవరంలో సొసైటీ కార్యదర్శి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, చందు నివాసానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ నందిగం సురేష్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు వైఎస్సార్ సీపీకి ఘన విజయానికి శ్రీరామరక్ష అన్నారు.

ఎంపీకి ఘన స్వాగతం

కొత్తపల్లి చందు ఆధ్వర్యంలో కొత్తపల్లి, గోపిరాజు, కొత్తపల్లి రాఘవులు శ్రీరామవరం, మేధినరావుపాలెం, కొవ్వలివారిగూడెం, రామారావుగూడెం వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీరామవరంలో ఎంపీకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రభుదేవ, రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేడికొండ వెంకటేశ్వరరావు, వీఆర్వో కొత్తపల్లి చంద్రలీల, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ సావిత్రి, కామిరెడ్డిబాలు, కామిరెడ్డి ప్రతాప్, మామిడి రాంబాబు, పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే బైండోవర్ నమోదు



భీమడోలులో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఎస్సై చావా సురేష్‌కుమార్

భీమడోలు: సంక్రాంతి పండుగ ముసుగులో కోడి పందేలు, జూదాలు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే శిక్షార్హులని భీమడోలు తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఎస్సై చావా సురేష్‌కుమార్ అన్నారు. భీమడోలు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయిలో కోడి పందేలు, జూద క్రీడల నియంత్రణ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సై చావా సురేష్ కుమార్‌తో కలిసి ఆమె వీఆర్వోలు, గ్రామ కార్యదర్శులు, విజిలెన్స్ కమిటీ సభ్యులకు సమావేశాన్ని నిర్వహించారు. తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై చావా సురేష్‌కుమార్ మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు కోడి పందేలు, పేకాట, గుండాట, కోసాటలను నిషిద్ధమన్నారు. చట్ట వ్యతిరేకంగా పాల్పడితే నిర్వాహకులపై బైండోవర్ నమోదు చేస్తామన్నారు. మండల వ్యాప్తంగా 1,600 మందికి పైగా బైండోవర్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ మాట్లాడుతూ గ్రామాల్లో కోడి పందేల బరులు, జూద క్రీడలు నిర్వహించే ప్రదేశాలను, వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. కోడి పందేలకు ఖాళీ ప్రదేశాలను ఇచ్చే యాజమానులపై, షామియానా నిర్వాహకులు, అక్రమంగా మద్యం అందించేవారిపై బైండోవర్ నమోదు చేస్తామన్నారు. డీటీ షంషూద్దీన్, కార్యనిర్వాహక అధికారి ఎన్.ఠాగూర్, వీఆర్వోలు కె.శంకర్, వెజ్జు వినయ్, డి.సింహాచలం, ఇంతియాఫ్ పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికి పథకాలు దోహదం



వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు

ఉంగుటూరు: వెల్లమిల్లిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుకు రూ.22 కోట్ల ప్రభుత్వ నిధులు ఖర్చు చేసినట్టు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మరడ మంగరావు వెల్లడించారు. శుక్రవారం వెల్లమిల్లిలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంగరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలతోపాటు ఇంకా అనేక పథకాలు అమలు చేయడంతో అవి పేదల ఆర్థికాభివృద్ధికి దోహదం చేశాయని అన్నారు. తొలుత సచివాలయం వద్ద పథకాలపై రూపొందించిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సచివాలయ కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సర్పంచి కుమార్‌రాజు, ఈవోపీఆర్డీ షంషుద్దీన్, ఉప సర్పంచి నాగు, సొసైటీ అధ్యక్షుడు మల్లారెడ్డి శేషగిరి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పెద్దిరాజు, సీనియర్ నేత కంబంపాటి శ్రీనువాసరావు, కిక్కిశెట్టి వెంకటేశ్వరరావు, ఆకు రాజు కిషోర్‌కుమార్, చింతాయిగూడెం పార్టీ అధ్యక్షుడు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

దెందులూరు: వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై బుధవారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఈవీఎం మిషన్లను తీసుకువచ్చి ప్రజలకు ఓటు హక్కు నమోదు, బ్యాలెట్ పేపర్ వినియోగంపై డమ్మీ బ్యాలెట్ పేపర్లతో అవగాహన కల్పించారు. తహసీల్దార్ ప్రజలకు పలు సూచనలను చేశారు.

బాలికా విద్యకు ప్రోత్సాహం



పేద ప్రతిభ గల చిన్నారులకు సైకిళ్లను అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు, హెచ్‌ఎం బి.శ్రీనివాసరావు

భీమడోలు: బాలికా విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ సహకారంతో పాటు దాతలు ముందుకు రావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు అన్నారు. భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభగల ఐదుగురు పేద బాలికలకు ఆర్.లింగరాజు బావమరిది, ఎన్ఆర్ఐ సరికొండ లెనిన్ ఆర్థిక సాయంతో శుక్రవారం ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హెచ్‌ఎం బి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.లింగరాజు మాట్లాడుతూ ఆడపిల్లల విద్యను ప్రోత్సహించడం ద్వారా కుటుంబాలు ఆర్థిక స్వావలంబన సాధిస్తాయన్నారు. దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే బాలికలకు దాతలు సదుపాయాలు కల్పిస్తే వారంతా ఉన్నత స్థితికి చేరుకుంటారన్నారు. వారంతా ఆత్మగౌరవంతో జీవిస్తారని తద్వారా దేశాభివృద్ధిలో వారంతా భాగస్వాములవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీసీ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొండలరావుపాలెంలో ఉద్యాన విద్యార్థినుల పర్యటన



కొండలరావుపాలెం గ్రామ పటం చిత్రీకరించిన ఉద్యాన విద్యార్థినులు

పెదవేగి : కొండలరావుపాలెంలో గురువారం ఉద్యాన విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య అంశంపై విశ్లేషణాత్మక సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ పటం, వెన్, టైంలైన్ చిత్రాలు చిత్రీకరించారు. వీటి ద్వారా సాగు వివరాలు, పాఠశాలలు, దేవాలయాలు సహజ వనరులు, ఆర్‌బీకే కేంద్రం, గ్రామ మండల, జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు, వాటి ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలడుగు సత్యవతి, గ్రామ ఉద్యాన అధికారి సీహెచ్ భాగ్య ఫణీంద్ర, రైతులు, వెంకటరామన్నగూడెం విద్యార్థినులు ఎ గౌతమి, ఆకాంక్ష సింగ్, ఎ గీతస్నేహ, ఎ షాలిని, సీహెచ్ అశ్మిత, ఎస్ చంద్రకళ, సీహెచ్ కీర్తనలు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు వరం



పెరుగ్గూడెంలో ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న అధికారులు కృపావరం, నాంచారయ్య, భీమరాజు, సర్పంచ్ రేవతి



గణపవరంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ అలంకారం

దెందులూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రతి ఒక్కరికీ వరమని పెరుగ్గూడెం సర్పంచ్ యలమర్తి రేవతి, జిల్లా కమిటీ సభ్యులు యలమర్తి రామకృష్ణ అన్నారు. శుక్రవారం పెరుగ్గూడెం సచివాలయంలో సర్పంచ్ యలమర్తి రేవతి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–2 నిర్వహించారు. ఈ సమావేశంలో 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి కిట్లు అందజేశారు. జిల్లా కమిటీ సభ్యులు యలమర్తి రామకృష్ణ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో రూ.25 లక్షల వరకు పరిమితిని పెంచి దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు చేసిన మేలు మరువలేనిదన్నారు. తొలుత ప్రత్యేకాధికారి ఎస్.కృపావరం, తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, ఎంపీడీఓ భీమరాజు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం, చికిత్స, పరిధి, వైద్యసేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు నల్లూరి వెంకట్రామయ్య (బాబి), ఎంపీటీసీ యలమర్తి బాపూజీ, ఈఓపీఆర్‌డీ స్వామి, సొసైటీ కార్యదర్శి గంగాధర్, వీఆర్వోలు ప్రభాకర్, ప్రసాద్, గ్రామస్తులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత

గణపవరం: ప్రజల ఆరోగ్య రక్షణకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఇంతకు ముందు ఏ ప్రభుత్వమూ ఇవ్వలేదని గణపవరం సర్పంచ్ మూర అలంకారం అన్నారు. శుక్రవారం గణపవరం గ్రామ సచివాలయం– 2 పరిధిలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని, ఆరోగ్య సురక్ష పేదలకు వరమని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి కిరణ్మయి మాట్లాడుతూ కార్పొరేట్ ఆస్పత్రులకు, పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మీచెంతకు వచ్చి వైద్యసేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో జాలాది విల్సన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

7న వంగూరు, లక్ష్మీపురంలో ఉచిత వైద్య శిబిరాలు

పెదవేగి : పెదవేగి మండలం వంగూరు, లక్ష్మీపురంలో జనవరి 7 ఆదివారం జ్యోతి రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని పాస్టర్ జ్యోతి రాజు తెలిపారు. వంగూరు, లక్ష్మీపురంలో ప్రాథమిక పాఠశాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, డెంగీ, బీపీ, సుగర్, థైరాయిడ్, విషజ్వరాలు, కీళ్లవాతం, కీళ్ల నొప్పులు, ఉబ్బసం, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో నిపుణులైన వైద్య బృందంతో అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య సలహాలు అందిస్తామన్నారు.

ఉమా మార్కండేశ్వరునికి లక్ష బిల్వార్చన

నిడమర్రు: బువ్వనపల్లి సత్యనారాయణపురంలోని ఉమా మార్కండేశ్వరస్వామి వార్షిక పూజల్లో భాగంగా స్వామి వారికి శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకూ రుద్రాభిషేకాలు, ప్రత్యేక హోమాలు, లక్ష బిల్వార్చనలు వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ భీమడోలు ఇన్‌చార్జ్ పుప్పాల కార్తీక్, ఆలయ చైర్మన్ అల్లుమోలు అంతర్వేది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.